సాక్షి

# ఘనంగా బిరుదురాజు రామరాజు శత జయంతి



**బిరుదురాజు రామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నిత్యానందరావు, ఉదయవర్లు**

నాంపల్లి: సాహిత్య అకాడమీ, శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం హైదరాబాద్ సంస్థల సంయుక్త నిర్వహణలో బిరుదురాజు రామరాజు శత జయంతి వేడుకలు బుధవారం నాంపల్లిలోని తెలుగు విశ్వవిద్యాలయం నందమూరి తారక రామారావు కళా మందిరంలో ఘనంగా జరిగాయి. సాహిత్య అకాడమీ తెలుగు సలహా మండలి సంచాలకురాలు ఆచార్య సి.మృణాళిని స్వాగతోపన్యాసంతో వేడుకలు ప్రారంభమయ్యాయి. అనంతరం శ్రీకృష్ణదేవరాయ తెలుగు భాషా నిలయం గౌరవ కార్యదర్శి టి.ఉదయవర్లు అధ్యక్షతన జరిగిన సదస్సుకు ముఖ్య అతిథిగా తెలుగు వర్సిటీ ఉపాధ్యక్షులు ఆచార్య వెలుదండ నిత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా బిరుదురాజు రామరాజు శత జయంతి స్మారక సంచికను ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రముఖ కవి అమ్మంగి వేణుగోపాల్, కె.లీలావతి, పాకనాటి జ్యోతి, కంచి విజయలక్ష్మి, సీహెచ్.లక్ష్మణ్ చక్రవర్తి, కె.విద్యావతి, ఆచార్య టి.గౌరీ శంకర్, సంగిశెట్టి శ్రీనివాస్, సాగి కమలాకర శర్మ, కాంచనపల్లి గోవర్ధన్ రాజు, తిరునగరి దేవకీదేవి, రంగాచార్య, పద్మ పాల్గొన్నారు. బిరుదురాజు రామరాజు తెలుగు భాషాభివృద్ధికి చేసిన సేవలను వారు కొనియాడారు.